# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 20.08.2025 | 24 క్యారెట్లు 10,074.00 | కిలో వెండి 1,25,900 | 28 °C | సంపుటి:3 | సంచిక:232

www.vishalabharati.com


## బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం




- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వికారాబాద్ జిల్లాలో పర్యటించారు
- జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు
- రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి వికారాబాద్ జిల్లాకు వచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని ఆరోపించారు
- ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు

2 లో




దేశంలో త్వరలో ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి రాజకీయ పార్టీల అధినేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఒక కీలక విన్నపం చేశారు

## ప్లీజ్ బ్రో..
# రేవంత్ రిక్వెస్ట్

- ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించాలన్నారు
- తెలుగు వ్యక్తిని గెలిపించుకుని ఉపరాష్ట్రపతిని చేయాలని విజ్ఞప్తి చేశారు
- బి.సుదర్శన్ రెడ్డికి ఇలాంటి అత్యున్నత గౌరవం దక్కిందని రేవంత్ రెడ్డి వెల్లడించారు
- తెలంగాణ ప్రజలకు, తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు
- దేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఉన్న రాజకీయ పార్టీల అధినేతలకు.. సీఎం రేవంత్ రెడ్డి ఒక కీలక విన్నపం చేశారు. త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలో.. దేశంలోని ప్రతిపక్షాల ఇండియా కూటమి అభ్యర్థి అయిన తెలుగు వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో




## ప్రభుత్వ ఉద్యోగుల
# ఉద్యమబాట

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు భారీగా పేరుకుపోయాయి

- ఊహించని రీతిలో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి
- చెల్లించాల్సిన వాటిని కూడా చెల్లించకపోవడంతో ఉద్యోగులు కన్నెర్ర చేస్తున్నారు
- దేశంలోనే అత్యధికంగా ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి
- ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మీనమేషాలు వేస్తోంది
- తీవ్ర అసహనంతో ఉద్యోగులు సమావేశమై భారీ కార్యాచరణ సిద్ధమయ్యారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: భారతదేశంలోనే తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు భారీగా పేరుకుపోయాయి. ఊహించని రీతిలో సమస్యలు పెండింగ్‌లో ఉండడమే కాకుండా చెల్లించాల్సిన వాటిని కూడా చెల్లించకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంపై

మిగతా 2 లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. బుధవారం జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న వేళ.. తాజాగా కేంద్రానికి లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు , మార్పు అంటూ ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా ఎర్రకోట నుంచి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జీఎస్టీ కౌన్సిల్ భేటీకి ముందు కేంద్రానికి.. కేటీఆర్ బహిరంగ లేఖ రాయడం ప్రాధాన్యం

మిగతా 2 లో



# ముందు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి

- కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు
- జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న వేళ.. తాజాగా కేంద్రానికి లేఖ రాశారు
- జీఎస్టీ స్లాబ్ రద్దు, మార్పు అంటూ నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి ప్రకటించారు
- కేటీఆర్ బహిరంగ లేఖ రాయడం ప్రాధాన్యం సంతరించుకుంది
- అన్నింటికంటే ముందు చమురు ధరలు తగ్గించాలని సూచించారు
- పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే మిగిలిన వస్తువుల ధరలు అదుపులోకి వస్తాయి

## రాములోరి చెంతకు
# ఉగ్ర గోదావరి

భద్రాచలం వద్ద గోదావరి నది చాలా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది

- మంగళవారం ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది
- దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు
- వరద ఉధృతి వల్ల స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు నీట మునిగాయి
- ప్రమాదకరంగా మారడంతో అధికారులు నదిలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు
- పహారా ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది చాలా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ మంగళవారం

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను పూర్తి చేసి.. వందల పేజీల రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి

మిగతా 2 లో

# హైకోర్టుకెక్కిన బీఆర్ఎస్

- కాళేశ్వరం కమిషన్ రిపోర్టు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది
- ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను పూర్తి చేసింది వందల పేజీల రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కేబినెట్ దానికి ఆమోదముద్ర వేసింది రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు



# హైకోర్టుకెక్కిన బీఆర్ఎస్

- కాళేశ్వరం కమిషన్ రిపోర్టు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది
- ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను పూర్తి చేసింది
- వందల పేజీల రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కేబినెట్ దానికి ఆమోదముద్ర వేసింది
- రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించింది. ఈ జస్టిస్ పీసీఘోష్ నివేదికను పరిశీలించిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కేబినెట్.. దానికి ఆమోదముద్ర వేసింది. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, అవినీతిని తేల్చేందుకు.. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఇచ్చిన రిపోర్టును.. అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు.. తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వీరిద్దరూ వేర్వేరుగా పిటిషన్లను దాఖలు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు పూర్తిగా తప్పులతో నిండిపోయి ఉందని కేసీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీష్‌రావు రెండు వేర్వేరు పిటిషన్లను తెలంగాణ హైకోర్టులో దాఖలు చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏది కావాలో.. దాని ఆధారంగానే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తయారు చేసి ఇచ్చిందని.. సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్టే ఇవ్వాలని హైకోర్టుకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కేసీఆర్, హరీష్ రావులు దాఖలు చేసిన ఈ పిటిషన్లను హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలిస్తోంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును కొట్టివేయాలని వారు కోరారు.

మరోవైపు.. కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రభుత్వానికి అందించిన నివేదికకు ఇటీవలే తెలంగాణ మంత్రివర్గం ఆమోదం కల్పించింది. ఈ విచారణకు సంబంధించిన వివరాలను పీసీ ఘోష్ కమిషన్ సవివరంగా రిపోర్టులో పొందుపరిచిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అదే సమయంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన కాళేశ్వరం కమిషన్ రిపోర్టును త్వరలోనే తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కాళేశ్వరం రిపోర్టులో అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు స్వీకరిస్తామని తేల్చి చెప్పారు. అయితే మొదటి నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను తప్పుపడుతున్న బీఆర్ఎస్.. తాజాగా హైకోర్టుకు ఎక్కింది.

# ప్లీజ్ బ్రో.. రేవంత్ రిక్వెస్ట్



- దేశంలో త్వరలో ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి
- రాజకీయ పార్టీల అధినేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఒక కీలక విన్నపం చేశారు
- ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించాలన్నారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ, వామపక్షాలకు రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. తెలుగు వ్యక్తిని గెలిపించుకుని.. ఉపరాష్ట్రపతిని చేయాలని విజ్ఞప్తి చేశారు. పీవీ నరసింహారావు తర్వాత జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి ఇలాంటి అత్యున్నత గౌరవం దక్కిందని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

పార్టీలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ప్రకటించిన నేపథ్యంలో తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం తెలంగాణ ప్రజలకు, తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, పవన్, అసదుద్దీన్.. పార్టీలు, రాజకీయాలను పక్కన పెట్టి ఒకే మాటపై నిలబడి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా బీజేపీ, కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. ఓట్లను చోరీ చేసి.. దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రక్షించడం అనేది మనందరి బాధ్యత అని.. ఇప్పుడు రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం అవసరమని తెలిపారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఓడించి.. రైతు కుటుంబంలో పుట్టిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగానూ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని తెలిపారు.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేస్తున్నట్లు.. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇవాళ ప్రకటన చేశారు. ఈ నిర్ణయానికి ఇండియా కూటమిలోని ప్రతిపక్ష పార్టీలు అన్నీ మద్దతు తెలిపాయని వివరించారు. ఎన్డీఏ తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని బీజేపీ విజ్ఞప్తి చేయగా.. అలాంటి సమయంలోనే ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించడం గమనార్హం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, గువాహాటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పనిచేశారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం గ్రామంలో 1946 జులైలో జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పుట్టారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా డిగ్రీని పూర్తి చేశారు. అదే ఏడాది డిసెంబర్ 27వ తేదీన బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న ఆయన.. 1995 మే 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జడ్జిగా నియమకం అయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసిన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి.. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. 7 నెలల్లోనే వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు.

# ముందు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

సంతరించుకుంది. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) శ్లాబ్ రద్దు, జీఎస్టీ శ్లాబుల మార్పు చేస్తామని.. కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని.. అయితే నిజంగానే దేశంలో వస్తువుల ధరల తగ్గించాలని నరేంద్ర మోదీ సర్కార్ భావిస్తే.. అన్నింటికంటే ముందు చమురు ధరలు తగ్గించాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే మిగిలిన వస్తువుల ధరలు అదుపులోకి వస్తాయని స్పష్టం చేశారు.

అదే సమయంలో చేనేతపై, ఔషధాలపై, బోధనా ఫీజులపై ప్రస్తుతం విధిస్తున్న జీఎస్టీని తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతల సంక్షేమానికి తెలంగాణలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని తెలిపారు.

కానీ.. మోదీ సర్కార్ మాత్రం చేనేత వస్త్రాలపై మొదట 5 శాతం జీఎస్టీ విధించి.. దాన్ని ఆ తర్వాత 12 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు కేటీఆర్ గుర్తుచేశారు. చేనేతపై జీఎస్టీ విధించడంపై అందరి కంటే ముందే తామే కేంద్రం నిర్ణయాన్ని తప్పుపట్టినట్లు తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది మంది ఆధారపడిన చేనేత రంగంపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాల్సింది పోయి పెంచుతారా అని మండిపడ్డారు. చేనేత వస్త్ర రంగం మాత్రమే కాదని.. అది భారత సాంస్కృతిక వారసత్వమని గుర్తు చేశారు. చేనేతపై పన్ను వేయడం అంటే మన సంస్కృతిని అవమానించడమేనని కేటీఆర్ పేర్కొన్నారు.

ఒకవైపు నెల నెలా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ రూపంలో దేశ ప్రజలపై భారం మోపుతూ.. జీఎస్టీ స్లాబ్ మార్పుతో తక్కువ సంఖ్యలో ధరలు తగ్గిస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. మోదీ సర్కార్‌కు చిత్తశుద్ధి ఉంటే.. ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేటీఆర్ సూచించారు. చమురు ధరలు తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు దిగి వస్తాయని వివరించారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీలపై పన్నులు తగ్గించి.. సెస్‌లను పూర్తిగా ఎత్తివేసి.. చిత్తశుద్ధి నిరూపించుకోవాలని మోదీ సర్కార్‌కు హితవు పలికారు.

జీఎస్టీలోని 12 శాతం శ్లాబ్‌ను రద్దు చేసి.. సామాన్య ప్రజలకు మేలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది దేశ ప్రజలను మభ్యపెట్టే మరో అబద్ధపు హామీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. మొత్తం జీఎస్టీ ద్వారా రూ.22 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుండగా.. అందులో 12 శాతం శ్లాబ్ నుంచి వచ్చే వాటా కేవలం 5 శాతం మాత్రమేనని తెలిపారు. నామమాత్రపు వాటా ఉన్న 12 శ్లాబ్‌ను రద్దు చేసి.. అందులోని వస్తువులను వేరే శ్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలను ఉద్ధరిస్తున్నట్లు మోదీ సర్కార్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# రాములోరి చెంతకు ఉగ్ర గోదావరి

(మొదటి పేజీ తరువాయి)



రోజున ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ఉధృతి వల్ల స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు నీట మునిగాయి. వరద నీరు కళ్యాణ కట్ట వరకు చేరింది. భక్తులు నదిలో స్నానాలు చేసేందుకు ప్రమాదకరంగా మారడంతో అధికారులు నదిలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భక్తులు పవిత్ర స్నానాలు చేసే ప్రాంతాల్లో పోలీసులు పహారా ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

మరోవైపు, భద్రాచలం పట్టణానికి సమీపంలోని పర్ణశాల వద్ద కూడా వరద ప్రభావం కనిపిస్తోంది. అక్కడి నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగులకు చేరితే రెండో హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, పరిసర ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.

గోదావరి నదిలో వరద పెరుగుతున్న కొద్దీ భద్రాచలం పట్టణం, దాని చుట్టుపక్కల మండలాలకు తీవ్రమైన ముంపు ముప్పు పొంచి ఉంది. గోదావరి నీటిమట్టం పెరిగే కొద్దీ ఏ ఏ ప్రాంతాలు ముంపునకు గురవుతాయనే దానిపై ఇరిగేషన్ శాఖ అధికారులు వివరాలను వెల్లడించారు. 43 – 48 అడుగుల స్థాయిలో భద్రాచలం పట్టణం వరద ముంపుకు గురవుతుంది. 48 – 53 అడుగులు స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 13 గ్రామాలు, భద్రాచలం పట్టణం ప్రభావితమవుతాయి. 53 – 58 అడుగుల స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని మొత్తం 48 గ్రామాలు ముంపునకు గురవుతాయి.

గోదావరి వరద63 – 68 అడుగులు చేరితే ఆరు మండలాల్లోని 85 గ్రామాలు వరద ప్రభావానికి లోనవుతాయి. 73 అడుగులు చేరితే దీన్ని ఈ అత్యంత ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. భద్రాచలం పట్టణంతో పాటు మొత్తం 109 గ్రామాలు వరద బారిన పడనున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నదికి అత్యధిక నీటిమట్టం 1986లో నమోదైంది.ఆ సమయంలో గోదావరి నీటిమట్టం 75.60 అడుగులకు చేరింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక వరద స్థాయి. ఆ తర్వాత 2022లో వచ్చిన వరదల్లో కూడా గోదావరి నీటిమట్టం గణనీయంగా పెరిగింది. 2022 జూలైలో నదిలో నీటిమట్టం 71.30 అడుగులుగా నమోదైంది. ఈ వరద 1986 తర్వాత వచ్చిన రెండో అతిపెద్ద వరదగా రికార్డుల్లో నిలిచింది.



# బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వికారాబాద్ జిల్లాలో పర్యటించారు
- జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు
- రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి వికారాబాద్ జిల్లాకు వచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని ఆరోపించారు
- ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను గజమాలతో సన్మానించారు బీజేపీ శ్రేణులు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు.

రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమబాట

(మొదటి పేజీ తరువాయి)




ఉద్యోగులు కన్నెర్ర చేస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా.. వేతన సవరణ సంఘం, బిల్లులు పెండింగ్ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మీనమేషాలు వేస్తోంది. చర్చలు, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనంలో ఉన్న ఉద్యోగులు సమావేశమై భారీ కార్యాచరణ సిద్ధమయ్యారు.

హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశమైంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమస్యల పరిష్కారంపై ఇప్పటివరకు వేచి చూశామని.. ఇకపై ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. వేల కోట్లకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఐదు డీఏలు విడుదల చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.

జేఏసీ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అక్టోబర్ 12వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. 'మా నిరసన గళం ప్రభుత్వానికి వినిపిస్తాం. ఇప్పటివరకు వేచి చూశాం. పీఆర్సీ కమిటీ ప్రకటించి రెండేళ్లు అవుతున్నా ఇప్పటివరకు కమిటీ రిపోర్ట్ తీసుకోలేదు' అని జగదీశ్వర్ తెలిపారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ గుర్తుచేశారు. 'ఉద్యోగులకు రూ.వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగ సంఘాలకు కొందరు మంత్రులు సమయం కూడా ఇవ్వడం లేదు' అని తెలిపారు. తమ వెనుక ఏ పార్టీలు లేవు.. తమ సమస్య.. తమ బాధ తాము చెప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. 'ఎవరో ఒక ఉద్యోగి ఏసీబీలో దొరికితే అందరిని దొంగలుగా చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఎవరు పిల్లను ఇచ్చేటట్టు లేరు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు.

ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం ప్రభుత్వాల హక్కు అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 8 నుంచి 19వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర ఉంటుందని ప్రకటించారు. అక్టోబర్ 12వ తేదీ చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు సంబంధించి 63 డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు రేవంత్ రెడ్డికి అమ్ముడుపోయామని తమను తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
20.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

# మేరు భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం

**దేవరుప్పల, విశాలభారతి:**
మండలం కడవెండి గ్రామానికి చెందిన శ్రీ & శ్రీమతి మునగాల లక్ష్మీనారాయణ,కరుణ గార్ల కుమారుడు శ్రీ & శ్రీమతి మునగాల నరేష్ సంధ్య, స్వాన్ ఆర్ట్స్, సరూర్ నగర్, హైదరాబాద్ కొలనుపాక మేరుమఠంలోని శ్రీ జగిరి శంకరదాసమయ్య భవనం నిర్మాణానికి దాతగా నిలిచి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఈ సహకారమే కాకుండా మేరు సంఘం అభివృద్ధికి సహాయ సహకారాలకు తోడ్పడుతానని, 50 వేల రూపాయల అందించి, మేరు సంఘం భవనాన అభివృద్ధికి సహకారం అందించారు. ఈ సహకారానికి రాష్ట్ర మేరు సంఘం సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేశారు.





# నష్టపోయిన పత్తి పంటకు పరిహారం ఇవ్వాలి



## సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్

**అడ్డగూడూరు, విశాలభారతి:**
నష్ట పోయిన పత్తి పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి–సీపీఎం జిల్లా కార్యదర్శిఎండి జాంగిర్ అన్నారు.

మండలంలోని గోవిందపురం గ్రామం మధ్యలో ఉన్నటువంటి నక్కల వాగును పరిశీలించిన సిపిఎం పార్టీ ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ అడ్డగూడూరు గోవిందపురం గ్రామాల మధ్యలో ఉన్నటువంటి నక్కల వాగు అనేక పర్యాలుగా సిపిఎం పార్టీగా అనేక పోరాటాలు చేసి రెడ్ జోన్ గా ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వివరించిన తప్ప ఇంకెప్పుడు కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం అని అన్నారు. అనివాగులపై కాల్వట్లు కట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఇది రెండు మండలాలను కలుపుతూ ఉన్నటువంటి కల్వర్టు పెద్ద పెద్ద వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికి అక్కడ రవాణా వ్యార్తి స్థాంబంలో స్తంభించిపోయినటువంటి పరిస్థితి కనపడుతుంది అదేవిధంగా గతంలో ఈ వాగులో ప్రజలు కొట్టుకపోయిన పరిస్థితి కనపడుతుంది గతంలో ఉన్నటువంటి పార్టీ పట్టించుకోకపోవడం 11 నెలలుగా ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం అదేవిధంగా అధికారులు ఏం చేస్తునారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ మండలానికి ప్రధానంగా ఉన్నటువంటి రహదారి విద్యార్థులు హాస్పటల్ కి వెళ్లేవారు కూడా ఈ ప్రధాన రహదారిగా ఉంటేనే పోయేటువంటి పరిస్థితి ఉంది అయినా కూడా స్థానిక ఎమ్మెల్యే అయినా స్థానికేతరుడు ఎమ్మెల్యే అయిన ఎవరు వెళ్లేవి గ్రామంలో ఉన్నటువంటి కల్వర్టు పట్టించుకోకపోవడం ప్రజలను భయాందోళన గురి చేస్తున్నటువంటి పరిస్థితి కనపడుతుంది తక్షణమే కలవట్లను పూర్తిచేసే ప్రజలకు రవాణా సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మదేపురం రాజు, అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్,మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,రైతు సంగం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి,మండల కమిటీ సభ్యులు మాధను థామస్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న మోత్కూర్ రవీందర్ చారి



**తొర్రూరు-విశాల భారతి:**
పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే మరణించిన పిల్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి వారి దశదినకర్మకు 50కేజీల బియ్యాన్ని అందించారు. మహమ్మద్ అబ్బాస్ కుటుంబానికి 41 రోజు దశదినకర్మకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి,సొసైటీ చైర్మన్ పిల్లి నాగరాజు,గంగపుత్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల సాగర్, యూత్ అధ్యక్షులు పంజాల మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీకి దైవ సమానులైన సీనియర్ నాయకులు యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని

## ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్

**ఆర్మూర్, విశాలభారతి:**
ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్ హనుమాన్ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, కొటార్మూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శాంతిభద్రతల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి, ముఖ్య అతిథిగా, ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సహకారం కూడా ఎంతో అవసరం అని ఆయన తెలిపారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, మహేందర్ గౌడ్, క్యాషియర్, టవర్ రవి, ఉపాధ్యక్షులు రాజన్న, ప్రధాన కార్యదర్శి లూకా, జాయింట్ సెక్రెటరీ కిషన్, అడ్వైజర్, శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలో వివిధ కుల సంఘ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.






# పత్తి కుంటను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,విశాలభారతి:**
వినాయక చవితి పండుగ, నిమజ్జనం ఏర్పాట్లపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మునిసిపల్, పోలీసు, విద్యుత్తు అధికారులతో కలిసి ఆయన రాజేంద్రనగర్లోని నిమజ్జన స్థలమైన పత్తికుంట చెరువును సందర్శించారు. నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోలీసు సిబ్బందిని, మున్సిపల్ అధికారులను, విద్యుత్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.



# బస్తీబాటలో వెలువడిన సమస్యలకు చెక్

- నెమలి అనిల్ కుమార్
- మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లో ఉన్నతాధికారుల విస్తృత పర్యటన

**నాచారం, విశాలభారతి:**
మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవలే గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీబాటకార్యక్రమంలో వెలువడిన సమస్యల గూర్చి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది వెంటానే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా ఈరోజు కాప్రా ఏఏ నాగేందర్ ,డి ఈ రూపా ,ఏఈ స్రవంతి ,జలమండలి డీజీమ్ సతీష్ ,ఏఈ సిరాజుద్దీన్ ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా రేపే పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో బస్తీ వాసులు వర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి,సూపర్వైసర్ నరేష్ గారు,శివ ,కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్ ,సురేష్ గౌడ్,రఘు ,హరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఆర్మూర్, విశాలభారతి:**
రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ ఖాందేశ్ సత్యం మాట్లాడుతు కాల గర్భంలో కలిసినపోయే చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని అన్నారు. నేడు ప్రపంచ ఫోటోగ్రపి దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ జర్నలిస్టులకు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సీనియర్ ఫోటో గ్రాఫర్ లు తోగార్ల రాజేశ్వర్, కేశవ్ నాథ్ గ, మ్యాక గంగాధర్ కు శాలువా, మెమంటో తో ఘనంగా సన్మానిచడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో రోటరీ క్లబ్ అఫ్ ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల రాధా కిషన్, సెక్రటరీ ఖాందేశ్ సత్యం, కోశాధికారి కోట నరేశ్, పాస్ట్ ప్రెసిడెంట్ లింగా గౌడ్ , పుష్పకర్ , వన్నెలదేవి రాము, తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, మలేరియా జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ మహేందర్

**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధి కోయ వీరాపురం గ్రామంలో వాజేడు ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. చీకుపల్లి గ్రామపంచాయతీ పరిధి కోయవీరాపురం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఫీవర్ సర్వే చేసి గ్రామంలో ప్రతి ఇంటికి పైరేత్రం స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకుంటూ , వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగహన కల్పించడం జరిగింది. మలేరియా, డెంగీ జ్వరాలు దోమల ద్వారా వ్యాపించు విధానాన్ని వివరించి, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, ఆలౌట్ కానీ, రాత్రి పడుకునేముందు శరీరం మొత్తం కప్పి ఉండే దుస్తులు ధరించాలని వివరించడం జరిగింది. ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి సరిత, వైద్య సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
బుధవారం
20.08.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com




# పేరూరు వద్ద పెరుగుతున్న గోదావరి

**వాజేడు, విశాలభారతి:**
వాజేడు మండలం పేరూరు గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో అంతరాష్ట్ర రవాణా సౌకర్యం బంద్ అయింది. చతిస్గడ్ నుండి వచ్చే వాహనాలు తెలంగాణ రాష్ట్ర ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం సరిహద్దు 164వ జాతీయ రహదారిపై గోదావరి నీరు చేరడంతో రవాణా సౌకర్యానికి అంతరయం ఏర్పడింది. చంద్రు పట్ల , పేరూరు మధ్య మర్రివాగు బ్రిడ్జి పై నీరు చేరడంతో గ్రామాల మధ్య రవాణాకు అంతరాయం ఏర్పడింది. ప్రజలకు ఎటువంటి ఆటంకం జరగకుండా ముందు జాగ్రత్తగా గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది హెచ్చరిక భారీ కేళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ఆందోళన




**కూకట్ పల్లి, విశాలభారతి:**
కూకట్ పల్లి, బాలానగర్ మండల విద్యాధికారుల(ఎం ఈ ఓ ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. ఏకంగా మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎం ఈ ఓ కు అప్పగించాలని కూకట్ పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూకట్ పల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి పరిధిలోగల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కూకట్ పల్లి మండలం కు చెందిన మండల విద్యాధికారి కార్యాలయం లో గత కొంత కాలంగా బాలనగర్ ఎం ఈ ఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి ఎం ఈ ఓ కు కార్యాలయం లేకుండా పోయింది. కూకట్ పల్లి మండలానికి ఎం ఈ ఓ కార్యాలయం ఉండి కూడా లేనట్లే అయింది. కూకట్ పల్లి మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకోవడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్స్ , రిటర్మెంట్ అయిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయానికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చి ఎవరు అందుబాటులో లేకపోవడం తో డోర్ లాక్ అంటూ తిరిగి వెళ్లడం జరుగుతుందని ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా మండల విద్యాధికారి విద్యా వ్యవస్థకు సంబంధించిన ఏదైనా ఒక ప్రొసీడింగ్ తీయాలన్నా, మండల పరిధిలో విద్యా వ్యవస్థ పై ఏదైనా ఒక మీటింగ్ పెట్టాలన్న కనీసం కార్యాలయం లేకపోవడంతో ఉపాధ్యాయులు ,ఎంఈఓ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్ పల్లి మండల పరిధిలో గల ఎం ఈ ఓ కార్యాలయమును కూకట్ పల్లి అధికారులకు అప్పగించాలని మండలం లో ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ఎవరు స్పందించకపోవడం తో ఉపాధ్యాయులు తమ నిరసనను తెలియజేశారు. ఇకనైనా ఉన్నత అధికారులు బాలానగర్ లోని ఎం ఈ ఓ కార్యాలయానికి సదరు ఎం ఈ ఓ ను పంపించాలని డిమాండ్ చేశారు.

## కల్తీసారా తాగిన వారి వీసాలు రద్దు




**ఇంటర్నెట్ డెస్క్,విశాలభారతి :**
మద్య నిషేధం అమలులో ఉన్న కువైత్‌లో కల్తీ సారా కలకలం కొనసాగుతోంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన కువైత్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ దుర్ఘటన అనంతరం భారతీయులు, ఇతర విదేశీ కార్మికులు నివసిస్తున్న ప్రాంతాల్లో పోలీసులు రేయింబవళ్లు తనిఖీలు చేస్తున్నారు. వీసా, ఇంటి చిరునామాలో ఎలాంటి లోసుగులు కనిపించినా అరెస్టు చేసి జైలుకు తరలిస్తున్నారు. దీంతో ఇక్కడ ప్రవాసాంధ్రులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కల్తీ సారాతోపాటు వ్యభిచారం, ఇతర నేరాలకు నెలవైన జ్లీబ్ అల్ శుయుఖ్ అనే ప్రాంతాన్ని పూర్తిగా నేలమట్టం చేసి, దాన్ని పునర్నిర్మించే ప్రతిపాదనను కూడా కువైత్ ప్రభుత్వం పరిశీలిస్తోంది. 8 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో ఉన్న ఈ ప్రాంతం అనేక నేరాలకు అడ్డాగా మారింది.
ఇక్కడ ప్రవాసాంధ్ర కార్మికులు, ఇతర భారతీయులు, బంగ్లాదేశీయులు నివసిస్తున్నారు. కల్తీ సారా సేవించి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న భారతీయులతో సహా విదేశీయులందరూ కోలుకున్న అనంతరం వారందరి వీసాలు రద్దు చేసి దేశ బహిష్కరణ విధించడంతో పాటు వారు జీవితంలో మళ్లీ తమదేశంలో అడుగు పెట్టకుండా నిషేధించాలని కువైత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇస్లామిక్ చట్టం అమలులో ఉన్న కువైత్‌లో సారా విక్రయం, వినియోగం నిషేధం. దీన్ని ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు కువైత్ అధికారులు ప్రకటించారు. కల్తీ సారా తాగిన వారిలో 40 మంది భారతీయులు సహా మొత్తం 160 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



## సబ్సిడీ యూరియా నిల్వ ఉంటే చట్టరీత్య చర్యలు

### జాయింట్ యాక్షన్ కమిటీ

**చౌటుప్పల్ విశాలభారతి:**
మండలంలోని సబ్సిడీ యూరియా ఇతర పరిశ్రమలకు తరలించే చర్యలు అరికట్టడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు,జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ మరియు పరిశ్రమల విభాగ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పరిధిలో గల పరిశ్రమలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరేగూడెం గ్రామంలో గల ఆయా పరిశ్రమలు మా అగ్రి సైన్స్,భారత్ ఫెస్టి కెమ్,ఎస్ అగ్రికేర్, పురుగుమందులు మరియు ఎరువుల తయారీ పరిశ్రమలలో మరియు పటీధర్ ఇండస్ట్రీస్ నందు తనిఖీ నిర్వహించడం జరిగినది. తదనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా యూరియా నిల్వలు పరిశ్రమలలో ఎక్కడైనా నిల్వ ఉంచారా అని తనిఖీ చేసి ముఖ్యంగా పరిశ్రమలు సబ్సిడీ యూరియా విలువ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా వారి లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టరేట్ కార్యాలయం యాదాద్రి జిల్లా ఆదేశాల మేరకు తెలియజేశారు. రైతులకు సంబంధించిన సబ్సిడీ యూరియా అవసరాల మేరకు అందుబాటులో ఉన్నదని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎస్సై అజయ్ భార్గవ్,మండల వ్యవసాయ అధికారి మూర్నాల నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ వ్యవసాయ అధికారి రాజేష్ చైతన్య,పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలో పలు బీఆర్ఎస్ కుటుంబాలను పరామర్శిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చెందిన జోగు మల్లయ్య కొంగరి భాస్కర్ వెంకటమ్మ గార్లు ఇటీవలే మరణించిగా విషయం తెలుసుకుని నేడు వారి , ఇండ్లకి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, డిసీసీ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు నోముల వీరన్న, మేకపోతుల నరసింహ, సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి, మేకపోతుల రవి,రాపాక రోషాలు, మేడ సోమరాజు, మేడ రాములు, మేడ స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన

**మేడిపల్లి, విశాలభారతి:**
గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి,ప్రజా నమన్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీల వెడల్పు పెంచుతూ, అవసరమైన చోట నూతన డ్రైనేజీ పైప్ లైన్ లు వేయాలని,వర్షం నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏ ఈ,ఇతర వర్కింగ్ ఇన్స్పెక్టర్లకు తుంగతుర్తి రవి సూచించారు. అంతేకాకుండా డెంగ్యూ,మలేరియా, వంటి వ్యాధులు రాకుండా ప్రజలు కూడా తమ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు, అధికారులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలా అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

- **వరద ముంపు ప్రాంతాలలో నూతన డ్రైనేజ్ లను నిర్మించండి**
- **వర్షపు నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**
- **సంబంధిత అధికారులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి**





## చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో నందు చీరతో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీకి చెందిన నిమ్మ సుమన్ రెడ్డి తండ్రి లెట్ కృష్ణ రెడ్డి (30) ఓక్లహోమా నందు పని చేసేవాడని అన్నారు, తను తన తల్లితో పాటు నివసిస్తున్నాడని అతని తండ్రి ముందే మరణించినట్లు గత కొంత కాలంగా మనస్థాపనికి గురైన తను ఈ రోజు అతని తల్లి బయటకు వెళ్లిన సమయాన్ని చూసి ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇరుగుపొరుగు వారు ఈ సంఘటను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారాన్ని చేరవేయడంతో ఘటన స్థలానికి హుటా హుట్టిన ఘటన స్థలానికి చేరుకున్న మృతి గల కారణాలను తెలియ లేదు అని మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

# మార్వాడీ వ్యాపారి హఠావో.. తెలంగాణ వ్యాపారీ బచావో

**ఎల్బీనగర్, విశాలభారతి:**
మార్వాడీ వ్యాపారి హఠావో – తెలంగాణ వ్యాపారీ బచావో పేరుతో వైశ్యవికాస వేదిక ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. గుజరాత్,రాజస్థాన్ మార్వాడీలు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ 3 కిలోమీటర్ల పాదయాత్రతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. గతంలో తెలంగాణను ఆంధ్రాపాలకు దోస్తే ఇప్పుడు గుజరాత్,రాజస్థాని మార్వాడీలు దోస్తున్నారని అన్నారు. తెలంగాణ వ్యాపారులను దెబ్బతీస్తు గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆరాచకాలను ఇక సహించేది లేదని తెలంగాణ నుండి ఉరికించి కొడుతామని హెచ్చరించారు. గతంలో ఆంధ్రా పెత్తందారులను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ వాదులకు ఉందని అది మార్వాడీలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు.




## మధుయాష్కి గౌడ్ ని కలిసిన హయత్ నగర్ గ్రామస్తులు



### బొడ్రాయి ఉత్సవాల నిర్వహణపై చర్చ

**ఎల్బీనగర్, విశాలభారతి:**
టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని హయత్ నగర్ గ్రామ పెద్దలువారి నివాసంలో కలిశారు. హయత్ నగర్ పాత గ్రామంలో అక్టోబర్ నెలలో నిర్వహించనున్న బొడ్రాయి పండుగ ఉత్సావాల నిర్వహణపై చర్చించారు. ఇందుకు అన్ని%ు% విధాలుగా సహకారం అందించాలని కోరారు. బొడ్రాయి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణకు బుధవారం హయత్ నగర్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, భాస్కర్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి , నక్క దర్శన్ గౌడ్, కళ్లెం శంకర్ రెడ్డి, తాటి చెట్టు సునీల్ గౌడ్ , ఎర్ర వెంకటేష్, నక్క వెంకటేష్ గౌడ్, పండాల శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ సాగర్, బెన్నూరు శైలేష్, గుడాల మల్లేష్, గుడాల బాలు తదితర పెద్దలు ఉన్నారు.

# బీజేపీని తిరుగులేని శక్తిగా బలోపేతం చేస్తాం



### దుర్గాప్రసాద్

**కూకట్ పల్లి, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో కొత్తగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులందరినీ కలుపుకుని ముందుకుసాగుతూ జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు చెన్నమనేని స్రవంతి, మణిభూషణ్ చారి, పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ట్రూత్ ల్యాబ్స్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ యూనిట్

**బంజారాహిల్స్, విశాలభారతి:**
ఫర్టిలిటీ కేంద్రాల్లో మోసాల నేపథ్యంలో ట్రూత్ ల్యాబ్స్ ఫోరెన్సిక్ సంస్థ హైదరాబాద్‌లో డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ యూనిట్ (డీఎన్ఏ పరీక్షల కేంద్రం)ను ప్రారంభించింది. హైదరాబాద్‌కు చెందిన నాన్ ప్రాఫిట్ ఫోరెన్సిక్ సంస్థ జీనోమ్ ఫౌండేషన్‌తో కలి సి దీన్ని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ట్రూత్ ల్యాబ్స్ చైర్మన్ గాంధీ పీసీ ఖాజా మంగళవారం మీడియాతో మాట్లాడారు. డీఎన్ఏ పరీక్షలకు ట్రూత్‌ల్యాబ్స్ భారత్‌లోనే మొట్టమొదటి ఐఎసవో సర్టిఫైడ్ సంస్థ అన్నారు. సరగసీ పేరుతో నవజాత శిశువుల అక్రమ రవాణా సమస్య పరిష్కారానికి డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ దోహదపడుతుందని చెప్పారు. ఐవీఎఫ్, సరగసీ తదితర విధానాల్లో తల్లిదండ్రులైన వారి పిల్లల జన్యువులను గుర్తించి, నిర్ధారించేందుకు ఇది అవసరమన్నారు. సమావేశంలో జీనోమ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కనక భూషణం తదితరులు పాల్గొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.